Regd. No. H 18

విడిప్రతి 0–30 పై.

19-9-69 శుక్రవారం

ఫ్యాన్సీ వెరైటీస్
కాపువీధి–నెల్లూరు
మావద్ద లెదరు సూటుకేసులు, ఫ్లయిషర్ సూటుకేసులు, రేమ్సుబాండు కేసులు, టాయిలెట్ బాక్సులు, మేలురకపు వ్యానిటీ పేపను వస్తువులు, గాజులు మొదలగు ఫ్యాన్సీరకాలు సరసమయిన ధరలకు విక్రయించబడును.
అన్నీ బొంబాయి వస్తువులే.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 38

19-9-69 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
రాడ్ టైలర్, జిమ్ బ్రౌన్ నటించిన
The Mercenaries
ది మెర్సినరీస్
కలర్ – సినిమాస్కోప్

## ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తానుపైదొలగి

# గురుమూర్తిని ప్రతిష్ఠిస్తారా?

## నెల్లూరుజిల్లాలోని ఒకవర్గంశాసనసభ్యులుకూడా బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకులైపోయినట్లే!

( మా హైదరాబాదు విలేఖరి )

సంతకాల ఉద్యమం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు కొత్తకాదు. కాని ఈసారి ఇక్కడ ప్రారంభమైన సంతకాల సేకరణ ప్రయత్నం పూర్వంకంటె మహత్తరమైనదిగా భావించవలసి వుంటుంది. తొలి 1964 లో ప్రారంభమైన బ్రహ్మానందరెడ్డిగారి రాజ్యం 1966 లో ప్రదేశ్ ఎన్నికల సందర్భంలో జరిగిన ఎన్నికలో గాకాని విజయంతో పదిలపడింది. 1967 సార్వత్రిక ఎన్నికల అనంతరం ఇంకా బలపడి స్థిరపడి పోయిందనిపించింది. అలాంటిది ఇప్పుడు కదులుతున్నది. ఈ భవనం మరెన్నాళ్ళో ఉండకపోవచ్చుననుకొనడానికి ప్రస్తుతం సంతకాల ఉద్యమం ఆధారం కల్పిస్తున్నది.

తెలంగాణా సమస్యా పరిష్కారం పేరిట ప్రారంభమైన ఈ ఉద్యమం, ఇందుకు జూలై 6 న రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పార్టీ చేసిన తీర్మానం ఆధారం. తెలంగాణాలో సాధారణ పరిస్థితి ఏర్పడిన తరువాత పార్టీ నాయకత్వంలో, తెలంగాణాకు అనుకూలంగా మార్పు రావడానికి బ్రహ్మానందరెడ్డిగారు తొలగాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. ఆ తీర్మానం ఆ విధంగా రూపొందడానికి ఆమోదం కావడానికి ప్రధాన బాధ్యులు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప, కామరాజ్‌గారలు. ఇటీవల తెలంగాణా కాంగ్రెస్ నాయకులు వి. బి. రాజు ప్రభృతులు ఢిల్లీలో వీరిని కలుసుకున్నప్పుడు, ఈ తీర్మానం అమలు జరగవలసిందేననీ, ఇందుకు తమ తోడ్పాటు పూర్తిగా వుంటుందనీ, వారు హామీ ఇచ్చారు. నిజలింగప్పగారు ఢిల్లీ వెళ్తూ బేగంపేట విమానాశ్రయంలో తమను కలుసుకున్న తెలంగాణా నాయకులకు వీరు చెప్పిన మాటలను పురస్కరించుకొనే ఈ సంతకాల ఉద్యమం ప్రారంభమైందని తెలుస్తున్నది. పార్టీలో కనీసం సగం కాకపోయినా 120 వరకైనా నాయకత్వంలో మార్పుకోరుతూ సంతకాలు చేస్తారని, ఈ ఉద్యమం తలపెట్టినవారు భావించారు. కాని ముఖ్యమంత్రిగారి పక్షాన జరిగిన ప్రయత్నం ఫలితంగా 60 వరకు మాత్రమే సంతకాలు వచ్చాయి. మరికొంత శ్రమపడితే మరో 20 సంతకాలు రావచ్చునని భావిస్తున్నారు. అప్పుడు వెంగళరావు, టి. సంజీవరెడ్డి ప్రభృతులే కాక, ఇంతవరకు బ్రహ్మానందరెడ్డిగారిని సమర్థిస్తున్నవారుకూడా, నాయకత్వంలో మార్పును కోరవచ్చునని తెలుస్తున్నది.



### ముఖ్యమంత్రిత్వ యోగం వున్నదా ఏమి?

ఏమైనా ఈ సంతకాల సేకరణ ప్రత్యేకతేమిటంటే, ఇందుమూలంగా బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకంగా అల్పసంఖ్యాకులైనప్పటికీ వ్యవస్థీకృతమైన వ్యతిరేక వర్గం కాంగ్రెస్ పార్టీలో ఏర్పడింది. ఇందులో మొదటినుంచి బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వానికి వ్యతిరేకంగానున్న వారికంటె, ఆయన్ను ఇంతవరకు గట్టిగా సమర్థిస్తున్నవారే అధికంగాను ప్రముఖంగాను వున్నారు.

బ్రహ్మానందరెడ్డిగారు మంత్రివర్గాన్ని విస్తరించి కొరవితో తలగోక్కున్నట్టుగా కనిపిస్తున్నది. ఇది నెల్లూరు జిల్లాలోనే ప్రస్ఫుటం కావడం గమనార్హమైంది. ఆనం వెంకటరెడ్డిగారు మంత్రి కావడం ఈ జిల్లాలో మరొక బలమైనవర్గం వలకు [illegible]. ఇందుకు వ్యతిరేకమైనవారు బ్రహ్మానందరెడ్డిగారికి వ్యతిరేకులవుతున్నారని తెలుస్తున్నది. నెల్లూరు జిల్లా శాసనసభ్యుల్లో వీరిదే అధిక సంఖ్యాకులని కూడా చెబుతున్నారు. వీరికి వెంకరామానాయుడుగారు నాయకులు అయితే ఆయనమాత్రం ఇంతవరకు బయటపడలేదు. కాని ఈ పరిస్థితి నీలం సంజీవరెడ్డిగారి నాయకత్వం బలపడడానికి దోహదం చేస్తున్నదని పరిశీలకుల అభిప్రాయం.

ఏమైనా శాసనసభ ప్రస్తుత సమావేశం ముగిసేలోగానే మార్పులు తీసుకురావాలని సంతకకర్తల సంకల్పం. ఇందుకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి ప్రేరణపై తెలంగాణా శాసనసభ్యుల దళం, మాజీమంత్రి వి. బి. గురుమూర్తి నాయకత్వాన ఢిల్లీ వెళ్ళింది. వీరు తెలంగాణా సమస్యల విషయం ఎలా వున్నా బ్రహ్మానందరెడ్డి నాయకత్వం మార్పడానికి వీల్లేదని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి ప్రధానమంత్రికి గట్టిగా చెబుతారనడంలో సందేహంలేదు.

ఈ దళంలో, మరొక మాజీమంత్రి కె. వి. నారాయణరెడ్డికూడా వున్నారని ప్రకటించారు. కాని దీనితో తమకు సంబంధంలేదనీ, ఇందుకోసం ఏర్పడిన సమావేశ చర్చలతో, నిర్ణయాలతో తమకెట్టి సంబంధంలేదని నారాయణరెడ్డిగారు ప్రకటన చేశారు. మంత్రివర్గాన్నుంచి రాజీనామా చేసి, రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని కోరిన నారాయణరెడ్డిగారు ముఖ్యమంత్రి దగ్గరకువచ్చి పూర్తిగా దాసోహం అన్నారని దాటిన మంత్రివర్గీయులకు నారాయణరెడ్డిగారి ప్రకటన చాలా ఆశాభంగాన్ని కలిగించింది.

ఏమైనా రాష్ట్రకాంగ్రెస్ రాజకీయాలు మళ్ళీ సంచలనాత్మకమవుతున్నాయి. ఎలాంటి మార్పులైనా సంభవం. ముఖ్య

... 12 వ పేజీకి

2-10-69 బేస్తవారం నెల్లూరు టవున్‌హాల్లో
మహాత్మగాంధి శతజయంతి

వ్యాసరచన, పాటల పోటీలు

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం, నెల్లూరుశాఖ
అధ్వర్యాన జరుపబడును.

వ్యాసరచన సబ్జక్టు :
"గాంధి – లెనిన్‌గార్ల ఆశయాలు – ఆచరణలు"
ఈ పోటీ కాలేజి విద్యార్థులకు మాత్రమే.

28-10-69 ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు పర్మినెంటు ఫండు ఆఫీసు హాలులో జరుగును. తెల్లకాగితములుమాత్రం యివ్వబడును. తెలుగు ఇంగ్లీషు భాషలలో వ్రాయవచ్చును.

పాటల పోటీలు:
2-10-69 టవున్ హాలులో ఉదయం 9 గంటలనుండి జరుగును. పాటలు గాంధీజీని గురించి వుండవలయును. అందరు విద్యార్థులు పాల్గొనవచ్చును.

పోటీలలో పాల్గొనువారు తమ పేరు, అడ్రసు వివరముగా వ్రాసి 27-9-1969 లోగా ప్రధాన కార్యదర్శికి తెలుపవలయును.

వెండి కప్పులు, వెండి మెడల్సు, మొదటి, రెండు, మూడు ప్రైజులుగ యివ్వబడును.

నెల్లూరు,
19-9-69.

ఏ. అనంతరామయ్య,
ప్రధాన కార్యదర్శి
భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం
నెల్లూరుశాఖ, 496 కస్తూరిదేవినగరం, నెల్లూరు.

నెల్లూరు జిల్లా పౌరులకు హెచ్చరిక
ఇమిటేషన్ ప్రకటనలను నమ్మవద్దు.
మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారిచే అనుమతించబడిన
★★★★"షో రూము"★★★★
నెల్లూరులో ఆంధ్రాబ్యాంకు ప్రక్కనవున్న ఒక్కటిమాత్రమేనని గ్రహించండి – మీరు ధృవపరచుకోవాలంటే
MAFATLAL GROUP OF MILLS,
679, Govindchowk,
M. J Market, BOMBAY-2.
వారలకు వ్రాసి సంప్రతించండి – నిర్ణయించుకోండి.
అబద్ధపు ప్రచారములనుండి మోసపోకండి.
యిచ్చటనే మఫత్‌లాల్ గ్రూపుమిల్లులవారి 11 మిల్లులలో తయారుకాబడిన అధునాతనమైన సమస్త వస్త్రములు మిల్లురేట్లకు లభించును.
అథ్రాయిజ్డ్ రిటైలర్సు తొండెపు బ్రదర్స్.

## లోకవృత్తం
లోక్‌సంచారి

# రష్యా-చైనాల సంధానానికి ప్రబలమైన కారణమేమిటి?

హోచి-మిన్ కాలధర్మం చెందక పూర్వం ఒక కోర్కెను గాఢంగా వెలిబుచ్చెనని తెలుస్తున్నది. దృఢసంకల్పులు, నిర్మలహృదయులు అయిన వారి కోర్కె బలీయమైనది గనక దాని ప్రభావంచేతనే కాబోలు, హనాయ్‌లో ముఖాలు చూచుకోడానికైనా ఇష్టపడని వారి భేటీ ఆకస్మికంగా పీకింగ్‌లోనే జరిగింది! రుమేనియా ప్రధాని పీకింగ్‌లో వున్నారు!

రుమేనియాపై శక్తిప్రయోగం చేయడానికి రష్యన్లు సిద్ధపడుతున్నారని విన్నాం. సరిహద్దున రష్యా-చైనాల సంకుల సమరం సంభవమని విన్నాం. ఇంతలోనే ఈ విచిత్రమైన భేటీ!

అంతరార్థం? ఊహాగానం చేయక తప్పదు. ఈ వంక్తులందేవరికి మా యీ రూపకల్పన యదార్థానికి ఎంత సమీపంలో వుంటుందో తెలుస్తుంది.

రష్యాను అనేక సమస్యలు బాధిస్తున్నవి: 1) చెకొస్లోవేకియాలో అసంతృప్తి సంస్కరణ వాంఛ 2) తూర్పుయూరోప్‌సీమలలో రష్యాతో సమానమైన స్థాయిపై అనక్తి 3) రష్యాతోనేగాక పాశ్చాత్య దేశాలతో పొత్తును కలిగివుండవలెననే ఆకాంక్ష ఎరకటిసీమలలో ప్రబలంగావడం 4) అమెరికా సమస్య 5) చైనా బెడద.

మొదటి గొడవ రష్యా ప్రతిష్ఠకు చాల దెబ్బతగలడానికి కారణమైనది. అందులోనుంచి తెప్పరిల్లుకుని మిగిలిన సమస్యలను పూర్ణం లేకుండా పరిష్కరించుకోవాలని కావు ప్రయత్నిస్తూవుండగా, అబరు బెడద రష్యాను అమితంగా వేధిస్తున్నది. ప్రపంచంలోని మిగిలిన తకరార్లన్నీ సమాధానపూర్వకంగా తీర్చుకొని, చైనాకు వ్యతిరేకమైన శక్తులన్నింటినీ సమకూర్చి భవిష్యత్తులో చైనా శక్తిని అడ్డుకోగల బలాన్ని సమీకరించి, తక్షణమే సరిహద్దున ఒక మంచి పొత్తం నేర్పిస్తే సరిపోతుందని రష్యా సంకల్పించినట్లు మనకు తెలిసింది.

రష్యా-చైనాలు తమలో తాము వివిధంగా వ్యవహరించుకుంటవో తమ కక్కరలేదనే భావాన్ని అమెరికన్లు వ్యక్తపరచినారు. చైనాపై పగసాధించడానికి భారతీయులు పూనుకోవడంలేదు. శాంతివచనం ఒకటి పీకింగ్ రేడియోలో ఎప్పుడు వెల్వడుతుందా అని భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నది. ఎంత దుర్బినా పాకిస్తాన్ చైనాపొత్తువీడి తన 'వలుకుబడి'లోకి వచ్చేటట్టులేదని రష్యా గ్రహించినది. ఈ పరిస్థితిలో కిమచి కర్తవ్యం?

అబరు ప్రయత్నం ఒకటిచేసి చైనాతో సమాధానపడే యత్నంచేసి ఆ మీదట తాని కార్యక్రమాన్ని ఆలోచించుతామని రష్యా నాయకులనుకున్నారు. రుమేనియాను చుట్టుముట్టేకంటే దానిని మధ్యవర్తిగా వినియోగించుకుని చైనాతో సంప్రదిస్తేనో- అనే ఆలోచన కూడా కలిగి వుంటుంది. కానీపని చేయకపోతే అమెరికా చేస్తేనో?- అనే ప్రశ్నకూడా మనసులో వచ్చివుంటుంది.

ఇంతకూ చైనావక్షం చర్చలలో ఏమన్నదో? సమాధానానికై ఏమేమి షరతులు పెట్టినదో? సరిహద్దున కొంతభాగం చైనా రాజ్యంలో కలిపివేయవలెనన్నదా? ప్రపంచ కమ్యూనిస్టుద్యమాన్ని ఆసియా ప్రాంతాలలో నడిపేభారం తనపై వేయవలసిందని కోరిందా? రివిజనిజం వలన వచ్చిన ముప్పును గమనించి, అంగీకరించి, దానిని త్యజించి నూతనంగా రష్యా అవలంబించవలెనని చైనా కోరినదా? ఇటీవల చైనా సాంస్కృతిక విప్ల

—కొరవ 10వ పేజీలో



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి 12 తేది గూడూరు స్టేషనులో వారాడు విద్యాసంస్థలకు చెందిన బాల బాలికలు జేజేలు చెప్పారు

# 1972లో పరిస్థితి విప్లవకరంగా వుండబోతుంది!

ఇందిరాగాంధీకి విరోధులు సహితం సాయపడుతున్నారు! మొరార్జీభాయ్ ఏమన్నారో విన్నారుగదా: " బ్యాంకులపై సోషల్ కంట్రోల్ సాగితే బాగానే వుండేది. కాని నేషనలైజేషన్ వచ్చేసింది గనక దానితో సమాధానపడవలసినదే." ఇక జనసంఘీయులు ఏమంటున్నారో వినండి: " 1) చేతిబండ్లు లాగేవారు, ఎద్దుబండ్లు నడిపేవారు, సైకిల్‌రిక్షా తొక్కేవారు, స్కూటర్లు-టాక్సీలు నడిపేవారు - వీరికి సులభమైన షరతులపై అప్పులివ్వవలెను. తమ వాహనాలను తమ స్వంతంచేసుకుని, వాహనాల ఓనర్ల బారినుండి వీరు తప్పించుకుంటారు. 2) ప్రభుత్వం, నేషనలైజ్ అయిన బ్యాంకులు చిన్న రైతులకు పంపుసెట్లు-ట్రాక్టర్ల కొనుగోలుకు, ట్యూబ్‌వెల్స్ తవ్వకానికి పరిశ్రమలకిచ్చే విధంగానే అప్పులివ్వవలెను. 3) చాకళ్ళు, మంగళ్ళు, సాలెవారు, చర్మకారులు తదితర వృత్తులవారు తమ సాధనాలను ఖరీదు చేసుకోడానికి, వృత్తిచేసుకునే ప్రతిఫలం ఓలాంగా లభ్యంకావడానికి ఏర్పాటు కావలెను. 4) ప్రభుత్వ సేవకులకు, కార్మికులకు, మురికిపేటలలోని వారికి సులభమైన షరతులపై తమ నివాసాలను తాము స్వంతంగా పొందేటట్లు చేయవలెను. 5) ఎగుమతుల - దిగుమతి లైసెన్సింగ్‌లో జరిగే అవకతవకలన్నింటినీ పరిశీలించే కమిషన్ అవసరం. 6) కమ్యూనిస్ట్ దేశాలతో 'రూపాయి - వ్యాపారం' ద్వారా జరిగే కార్యకలాపమంతా ఒక ప్రభుత్వేతర స్వతంత్ర సంస్థవశమైవుండవలెను. 7) వాల్లవ ప్రణాళికను పునః రచించవలెను. జాతీయమైన బ్యాంకుల డిపాజిట్లనే వనర్లు పెద్దవి లభ్యమైనందుకు తగినట్లుగా దానిని దిద్దవలెను, పెంచవలెను. 8) శరీరశ్రమ చేయగలవారికంతరికీ పూర్తి పనులుండవలెను. నిరుద్యోగులైన విద్యాధికులకు పెట్టుబడి, భూమి, యాంత్రిక సాధనాలు, యితర వసతులు ఇచ్చి వారు స్వయంపోషకం అయ్యేట్లు సాయపడవలెను. 9) ఈ అయిదేండ్ల

—కొరవ 10వ పేజీలో

వారం వారం
లోక్‌సంచారి



గూడూరు స్టేషనులో శ్రీ గిరి, వారివెనుక పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి; ఎడమవైపు- శ్రీ ఎం. జనార్దనరెడ్డి, వెనుక ఎస్. పి. శ్రీ విజయరామారావు

నాణ్యతకు — మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరు పట్టణములో

*** ద్వారక ***

మిల్లువారలచే అనుమతి పొందిన
మఫత్‌లాల్ గ్రూప్‌మిల్లు
ఆథరైజ్డు టెక్స్‌టయిల్ షో రూమ్
ట్రంకురోడ్డు (చంద్రభవన ప్రక్కన) నెల్లూరు

దయచేయ ప్రార్థన

ఇది ఒక్కటిమాత్రమే మిల్లులచే అనుమతిపొందినషాపు
ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లువారు నిర్ణయించిన ధరలకు లభించును.
అన్యధా జరుగు ప్రకటనలు వ్యాపారమునకు మాత్రమే.
నెల్లూరు పట్టణములో "ద్వారక" ఒక్కటిమాత్రమే ప్రప్రథముగా మిల్లులచే అనుమతి పొందినది.

